మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 260 | శుక్రవారం 22 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


# ఈ ఫొటోను ఫ్రేమ్ కట్టించుకుని ఊరేగు

## : సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెన్సేషనల్ ట్వీట్



రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. వర్షాలు విస్తారంగా పడుతుండటంతో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో పలు జిల్లాల్లో ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌ల వద్ద రైతులు తెల్లవారింది మొదలు బారులు తీరుతున్నారు. పరిమితంగా యూరియా పంపిణీ చేస్తుండటంతో అన్నదాతల నుంచి సర్వత్రా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (వేదికగా) ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




నెల రోజులుగా యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుంది. ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు.

# మా పార్టీ గురించి నీ తండ్రిని అడుగు

## కేటీఆర్ పై మంత్రి కోమటి రెడ్డి ఫైర్..




కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కోమటి రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?.. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..? మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు.


# ఉపరాష్ట్రపతి ఎన్నికతో బీఆర్ఎస్ బండారం బయటపడుతుంది

## : మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ డీసీసీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా పని చేసిన వ్యక్తి అని.. ఆయనతో రాజ్యాంగపరమైన ఉపయోగాలు ఉంటాయనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించామని అన్నారు.

# రాచకొండ సీపీ ఎదుట లొంగిపోయిన సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు




రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీపీ వెల్లడించారు.

# నాపై కుట్రలు ఆపడం లేదు..

## అమెరికా రాగానే పదవి నుంచి తొలగించారు




- టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదవీ తీయడం రాజకీయ కుట్ర: కవిత బహిరంగ లేఖ
- బీఆర్ఎస్‌లో అంతర్గత రాజకీయాలు? – 'నాపై కక్ష' అంటూ కవిత మండిపాటు
- సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖలో కవిత గుసగుసలు: "నన్ను వివిధ రూపాల్లో వేధిస్తున్నారు"
- "లేఖలు లీక్ చేసి కుట్రలు చేశారు" – కేసీఆర్‌పై పరోక్ష విమర్శలు చేసిన కవిత
- టీబీజీకేఎస్ ఎన్నికలు కార్మిక చట్టాలకు వ్యతిరేకం: కవిత ఆరోపణలు
- "సోదరిగా సేవలందించాను – కానీ న్యాయం చేయలేదు" : పదవి కోల్పోయిన తర్వాత కవిత స్పందన

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు బీఆర్ఎస్ అధిష్టానం షాకిచ్చిన విషయం తెలిసిందే. TBGKS గౌరవ అధ్యక్షుడి పదవిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించారు. ఇన్నాళ్లు ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవితను కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఈ పరిణామంపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. గురువారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్లకాలంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా సింగరేణి బొగ్గు గని కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి పోరాటంలో భాగస్వామ్యం చేసేందుకు నేను మొదటి నుంచి ముందు వరుసలో ఉండి పని చేశాను. 2015 ఆగస్టు 17వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించిన టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో 11 ఏరియాల నుంచి హాజరైన 1000 మందికి పైగా సభ్యుల సమక్షంలో నన్ను గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు.

# మీ ఒక్కరికే కాదు..

## ఆ చట్టం మాక్కూడా వర్తిస్తది

## - కిషన్ రెడ్డి




నేరాభియోగాల నేతల తొలగింపు బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును దేశమంతా స్వాగతిస్తోందని అన్నారు. దేశంలోని అన్ని పార్టీలకు వర్తించేలా చట్టం తీసుకొచ్చామని చెప్పారు. కేవలం కాంగ్రెస్ లేదా ఇతర పార్టీల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన చట్టం కాదు.. మాకు కూడా వర్తిస్తది అని అన్నారు.


# అభివృద్ధి, సంక్షేమమే.. కాంగ్రెస్ లక్ష్యం




కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కారణం రాష్ట్ర ప్రజల ఫలితమే అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## నేటి మాట


ప్రవర్తన అనేది
తెల్ల కాగితం వంటిది.
ఒక్కసారి దానిమీద
మరక పడితే మళ్లీ
తెలుపు కావడం కష్టం!



- బెంజమిన్ ఫ్రాంక్లిన్

# ఈ నివేదికను అసెంబ్లీలో ఎప్పుడు ప్రవేశపెడతారు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టులో స్టే పిటిషన్
- కాళేశ్వరం అవకతవకలపై 650 పేజీల నివేదిక - హైకోర్టులో విచారణ శుక్రవారానికి వాయిదా
- ప్రభుత్వ చర్యలపై స్పష్టత ఇవ్వండి: కాళేశ్వరం నివేదికపై హైకోర్టు ఆదేశాలు
- నివేదికపై చర్చ ముందు చర్యలా? చర్చ తర్వాతా? హైకోర్టు ప్రశ్నల వర్షం
- కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు పలు మార్లు ప్రస్తావన - రాజకీయ కక్ష అంటూ ఆరోపణలు




కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై హైకోర్టులో నేడు జరిగిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. అయితే కాళేశ్వరం నివేదికపై హైకోర్టు రాష్ట్ర ప్రబుభుత్వానికి పలు సూటి ప్రశ్నలు వేసింది. ఈ నివేదికను అసెంబ్లీలో ఎప్పుడు ప్రవేశపెడతారో చెప్పమని, చర్యలు ఎప్పుడు తీసుకుంటారో చెప్పమని, అసలు చర్యలు తీసుకుంటారా లేదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో సవాల్ చేశారు.

వీరి పిటిషన్ ను విచారించిన ధర్మాసనం... ఈ నివేదికను అసెంబ్లీలో ఎప్పుడు ప్రవేశపెడతారు, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్న తర్వాత అసెంబ్లీలో పెడతారా, లేక అసెంబ్లీలో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటారా అని హైకోర్టు న్యాయమూర్తి ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సమాధానం ఇస్తూ.. కోర్టు ప్రశ్నలకు ప్రభుత్వ సమాధానం తెలిపేందుకు ఒకరోజు సమయం కావాలని అడగ్గా.. విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# ఎమ్మెల్యేలు ఇలా చేస్తే ఎలా..

## ఎమ్మెల్యేలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహారిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు.

# నాపై కుట్రలు ఆపడం లేదు.. అమెరికా నుంచి రాగానే పదవి నుంచి తొలగించారు

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో అప్పటి టీబీజీకేఎస్ అధ్యక్షుడు కనకరాజు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకుడు కెంగెర్ల మల్లయ్య సహా ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు. టీబీజీకేఎస్‌లో జరిగే అన్ని నిర్ణయాలను గౌరవ అధ్యక్షురాలి హోదాలో నేనే తీసుకునేలా తీర్మానం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నేను పోరాడుతుంటే కొందరు నాపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా నాకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న నన్ను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే కేసీఆర్‌ను ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. తద్వారా సింగరేణిలో 19,463 మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. సకల జనుల సమ్మెతో సింగరేణిలో తట్టాచెమ్మాస్ బంద్ పెట్టి స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను ఢిల్లీకి తెలియజేసేలా కృషి చేసిన మన కార్మికులకు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇప్పించాను. కార్మికులు తీసుకునే రూ.10 లక్షలకు పైబడిన హౌసింగ్ లోన్‌పై వడ్డీ చెల్లింపు, కార్మికులు నివసించే క్వార్టర్స్‌కు ఉచిత కరెంట్, ఉచిత ఏసీ సదుపాయం ఇప్పించాను. కార్మికులకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పది రెట్లు పెంచేందుకు పాటు పడినాను. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన కార్మిక కుటుంబాల్లోని పిల్లలకు ఫీ రీయింబర్స్ మెంట్ సదుపాయం తీసుకొచ్చాను. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున పూర్తి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయించాను. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ఆప్షనల్ సెలవు మంజూరు చేయించాను. కార్మిక కుటుంబానికి మాత్రమే పరిమితమైన కార్పొరేట్ వైద్యాన్ని వారి తల్లిదండ్రులకు కల్పింపజేశాను. క్యాడర్ స్కీం, మరణించిన లేదా మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మిక కుటుంబాల్లోని వారసులు మేజర్ అయ్యేంత వరకు ఎంఎంసీ సదుపాయం కల్పించడం సహా కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఎన్నో పథకాలు అమలు చేయడంలో క్రియాశీలంగా పని చేశాను. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో కొన్నాళ్లుగా జరుగుతోన్న పరిణామాలు మీకందరికీ తెలిసే ఉంటుందని భావిస్తున్నాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను నేను లేఖ రూపంలో తెలియజేశాను. నా తండ్రి కేసీఆర్‌కు నేను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. నేను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్‌కి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి నాపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని నేను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను నేను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా నాపై కక్షగట్టారు. ఆ తర్వాత జరుగుతోన్న పరిణామాలు, ఘటనలు అన్ని మీ మననంలో ఉన్నాయనే అనుకుంటున్నాను. ఆడబిడ్డగా పార్టీ మంచి కోరి రాసిన లేఖను లీక్ చేసిన కుట్రదారులు ఎవరో చెప్పాలని కోరితే నాపైనే కక్షగట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో కార్మిక చట్టాలకు విరుద్ధంగా టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశం నిర్వహించి కొత్త గౌరవ అధ్యక్షుడిని ఎన్నుకున్నట్టుగా ప్రకటించారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలి పదవిలో ఉన్నా లేకున్నా ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాను. గడిచిన దశాబ్ద కాలంగా సంఘం గౌరవ అధ్యక్షురాలిగా, అంతకుముందు ఉద్యమ నాయకురాలిగా ఎలాంటి సేవలందించానో ఇకపైనా కార్మికుల కోసం అలాగే పని చేస్తాను. కార్మికులకు ఏ చిన్నకష్టం వచ్చినా మీకు అండదండగా ఉంటాననని మాట ఇస్తున్నాను" అని కల్వకుంట్ల కవిత ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికతో బీఆర్ఎస్ బండారం బయటపడుతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ డీసీసీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా పని చేసిన వ్యక్తి అని.. ఆయనతో రాజ్యాంగపరమైన ఉపయోగాలు ఉంటాయనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించామని అన్నారు. ఈ ఎన్నికతో బీఆర్ఎస్ బీజేపీ వెంబడి ఉంటుందా లేదా అన్నది తెలుస్తుందని.. సెప్టెంబర్ 9న బీఆర్ఎస్ బండారం బయటపడుతుందని అన్నారు పొన్నం.యూరియా అనేది కేంద్ర అధీనంలో ఉంటుందని.. తెలంగాణను వివక్షపూరితంగా బద్నాం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణలో అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తున్నా.. బద్నాం చేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు మంత్రి పొన్నం. బీఆర్ఎస్, బీజేపి లు కలిసి కృత్రిమ యూరియా కొరత సృష్టించి రాక్షసానందం పొందుతున్నాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కి అధిక నిధులు ఇస్తే ఇక్కడి బిజేపి నాయకులు అడుగుతలేరని.. కాంగ్రెస్ ఎంపీలు కలిసి నిధుల కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేసారని అన్నారు. యూరియా కొరత లేకుండా కేంద్ర మంత్రి బండిసంజయ్ చొరవ తీసుకోవాలని... బాధ్యత వహించాలని కోరారు మంత్రి పొన్నం. సంవత్సరానికి వచ్చే యూరియాలో అరవై శాతం మాత్రమే వచ్చిందని.. రైతులని కావాలనే పక్కదోవ పట్టించేందుకు పక్కాగా బిజెపి బిఆర్ఎస్ ప్లాన్ చేశాయని అన్నారు. యూరియా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది, కానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు మంత్రి పొన్నం.

యూరియా కొరత విషయంలో బీఆర్ఎస్ మీడియా తమకి అనుకూలంగా ప్రచారం చేసుకుంటోందని అన్నారు. రైతులను రెచ్చగొట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని.. క్యూ లైన్లు లేకున్నా చెప్పులు పెట్టించి ఫోటోలు, వీడియోలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి పొన్నం. రైతులు అధైర్య పడకండా ఉండాలని.. కేంద్రంతో మాట్లాడి సరిపడా యూరియా ఇప్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు పొన్నం.

# ఎమ్మెల్యేలు ఇలా చేస్తే ఎలా..

మొదటి పేజీ తరువాయి




వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు.

ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై ఫైర్...

ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ వద్దా ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు మంత్రి నారా లోకేష్. పులివెందుల కూడా మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ గురించి ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీలు, ఇతర కమిటీల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఈ నివేదికను అసెంబ్లీలో ఎప్పుడు ప్రవేశపెడతారు

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలు, అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ 17 నెలల పాటు విచారణ జరిపి, 650 పేజీలకు పైగా నివేదికను గత జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌ల పేర్లు పలుమార్లు ప్రస్తావించబడ్డాయి. ప్రభుత్వం ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించి, చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

అయితే కేసీఆర్, హరీశ్ రావు ఈ నివేదికను రాజకీయ కక్షతో తయారు చేసినట్లు ఆరోపిస్తూ, దానిపై స్టే ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. నివేదికపై ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు, అసెంబ్లీలో చర్చకు ముందే చర్యలు తీసుకుంటారా లేదా తర్వాత తీసుకుంటారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది.

# మీ ఒక్కరికే కాదు.. ఆ చట్టం మాక్కూడా వర్తిస్తది

మొదటి పేజీ తరువాయి

ఎవరికీ లేని ఇబ్బంది ఈ బిల్లు విషయంలో కాంగ్రెస్ నేతలకే ఎందుకు వస్తుందో తెలియడం లేదని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమన్నారు. లోక్‌సభ లో ఇండియా కూటమి నేతలు బరితెగించి ప్రవర్తిస్తున్నారని కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు.

కాగా, తీవ్ర నేరాభియోగాలపై అరెస్టై వరసగా 30 రోజులపాటు జైల్లో ఉన్నట్లయితే రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు.. చివరకు ప్రధానమంత్రినైనా 31వ రోజే పదవి నుంచి తప్పించే కీలకమైన బిల్లును బుధవారం లోక్‌సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పెట్టారు. ఈ నిబంధనలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధమని, రాజకీయ దురుద్దేశాలతో పలువురిని గద్దె దించడానికి ఇవి దోహదపడతాయని విపక్షం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.

# రాచకొండ సీపీ ఎదుట లొంగిపోయిన సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు.

"వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీఎల్‌ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు.

చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా నేడు లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం" అని సీపీ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నెల రోజులుగా యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుంది. ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు.

కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు.

రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారు

ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు.

మంత్రులు సిగ్గు పడాలి

ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు.కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఫొటోను ఫ్రేమ్ కట్టించుకుని ఊరేగు : సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెన్సేషనల్ ట్వీట్

మొదటి పేజీ తరువాయి

రేవంత్.. నీ దరిద్రపుగొట్టు పాలనకు దక్కిన అసమర్థ ఆస్కార్ అవార్డు ఇది అంటూ వనపర్తి జిల్లా ఆత్మకూరు పీఏసీఎస్ ఎదుట చెప్పుల క్యూలైన్ వద్ద ఓ రైతు పడుకున్న ఫొటోను షేర్ చేశారు.ఆ ఫొటోను ఫ్రేమ్ కట్టించుకుంటావో.. మెడలో వేసుకుని ఊరేగుతావో నీ ఇష్టం అంటూ ఫైర్ అయ్యారు. అన్నదాతను 'అప్పులపాలు' చేసిన.. చేతకాని పాలకులను చూశాం కానీ.. 'చెప్పులపాలు' చేసిన చెత్త రికార్డు మాత్రం నీదేనని కామెంట్ చేశారు. బస్తా యూరియా కోసం.. రైతు బతుకును బజారున పడేశావంటూ ధ్వజమెత్తారు. అందరి కడుపునింపే అన్నదాతను.. పాదరక్షల పాల్జేసిన నీ పాపం ఊరికే పోదు. జై కిసాన్.. జై తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే.. కాంగ్రెస్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చోప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# మా పార్టీ గురించి నీ తండ్రిని అడుగు



కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కోమటి రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?.. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..? మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు.

తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా?

కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. YTPS మీద విచారణ జరుగుతుంది. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సాధారణం

## - కొండా సురేఖ

కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం ఓ ఛానెల్ తో మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి DPR సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు.



కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు.

KR TV క్రాంతి
తెలంగాణ
epaper.krtvnews.com

# హైదరాబాద్‌లో తీవ్ర విషాదం..

## ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య!



హైదరాబాద్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): హైదరాబాద్‌లోని మియాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. మియాపూర్ మక్తాలో ఉంటున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ముందుగా రెండేళ్ల చిన్నారిని చంపేసి అనంతరం నలుగురు విషం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం పక్కింటి వారు మృతదేహాలను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రం వారని, బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి గత ఆరేళుగా ఇక్కడే ఉంటున్నారని, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో లక్ష్మయ్య(60), వెంకటమ్మ(55), అల్లుడు అనిల్(40), కవిత(38), అనిల్, కవితల కుమార్తె అప్పు(2)గా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 100 మంది ట్రాఫిక్ మార్షల్స్.. బైక్‌లకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్!



హైదరాబాద్ ,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. సెక్యూరిటీ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ విధులు నిర్వర్తించనున్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడానికి వంద మంది మార్షల్స్‌లకు 50 బైక్‌లను సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్‌లో భాగంగా ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించడంతో పాటు వాహనాలు సజావుగా, సాఫీగా వెళ్లేందుకు ట్రాఫిక్ పెట్రోలింగ్ బైకులు సహకరించనున్నాయి. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్‌లో వాహనాలను అందించడం ద్వారా ఇంకా మంచి సర్వీసు అందించగలుగుతాం అని సీవీ ఆనంద్ ధీమా వ్యక్తం చేశారు.

'ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్ని వాహనాలు ఇచ్చినా పోలీస్ శాఖకు సరిపోవు. అందుకే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్‌లో వాహనాలను అందించడం ద్వారా ఇంకా మంచిగా సర్వీసు అందించగలుగుతాం. నగరంలో 650 జంక్షన్లు ఉన్నాయి. రోజు రోజుకు హైదరాబాద్లో వాహనాలు రద్దీ పెరుగుతుంది. నగరంలో గంటకు 18 కిమి వేగం నుంచి 23 కిమి వరకు పెరిగింది. దేశంలోనే మొదటిసారి ట్రాన్జెండర్లను ట్రాఫిక్‌లో నియమించాము. జీహెచ్ఎంసీతో పాటు ఇతర శాఖల్లోనూ రాబోయే రోజుల్లో ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడం కోసం చర్యలు చేపడుతుంది ప్రభుత్వం. ట్రాఫిక్ మార్షల్స్ సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలు పర్యవేక్షణలో పనిచేస్తారు. ట్రాఫిక్ మార్షల్స్‌కు చాలా ఆలోచించి చర్చించిన తరువాతే ట్రాఫిక్ సిబ్బంది డ్రెస్లను ఇచ్చాము' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ చెప్పారు.

'రాబోయే రోజుల్లో 500 మందికి ట్రాఫిక్ మార్షల్స్ పెరుగుతాయని అనుకుంటున్నాం. ట్రాఫిక్ మార్షల్స్ చాలా బాధ్యతగా వ్యవహరించాలి. తప్పు చేయకూడదన్న భావనతోనే విధులు నిర్వహించాలి. ట్రాఫిక్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లనుకు క్యాష్ బోర్డు కెమెరాలు ఏర్పాటు చేశాము. బైక్ నడుపుతున్న వారికి బాడీవేర్ కెమెరా ఉంటుంది. మూడు క్రేన్స్ కూడా అందుబాటులోకి తెచ్చాము' అని హైదరాబాద్ సీపీ తెలిపారు. ట్రాఫిక్ మార్షల్స్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు సహాయపడనున్నారు. వీరు ట్రాఫిక్ పోలీసులకు సహాయకులుగా ఉండి.. ట్రాఫిక్ జామ్ లను తగ్గించడానికి, ట్రాఫిక్ నియమాలను పాటించేలా చూడటానికి పనిచేస్తారు.

# పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏడీఏ స్వర్ణ విజయ్ చంద్ర




మధిర,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): పత్తి పైరులో గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకుడు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. గురువారం చింతకాని రైతు వేదికలో పత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తిలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని, రైతులు విత్తిన 45 రోజుల నుండి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించాలన్నారు. వీటి నివారణకు లింగాకర్షణ బుట్టలు అమర్చాలని, బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేసి మందులు ఉదయం 10 గంటలలోపు పిచికారి చేయాలన్నారు.కేవీకే ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ టి.పావని మాట్లాడుతూ.. పత్తి పంట జనవరి తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ చేనులో ఉంచకూడదన్నారు. పంటకు నీరు, ఎరువులు పెట్టి పంట కాలాన్ని పొడిగించకూడదన్నారు. పత్తిలో నాణ్యతను పెంచుకోవడానికి ఈ లింగాకర్షణ బుట్టలు విరివిగా రైతులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఏఓ సోములపల్లి మానస, ఏఈఓలు ఎం.తేజ, ఎస్‌కే.అయేషా, ఎండీ.తహియ, బి.రాము, డి.కల్యాణి, బి.కార్తీక్, చింతకాని రైతులు పాల్గొన్నారు.

# కాకర్లలో పద్మశాలి సంఘం వన సమారాధన



జూలూరుపాడు,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో గురువారం పద్మశాలి సంఘం వన సమారాధన నిర్వహించింది. భారీ ర్యాలీగా పటాకులు కాల్చుతూ డీజే సౌండ్ సిస్టమ్ తో ఇంటిల్లిపాది గ్రామంలోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవాలయం సమీపంలోని పాలగుట్ట వద్దకు బయల్దేరి వెళ్లారు. పరిచయాలు.. పలకరింపులు.. ఆత్మీయ ఆలింగనాలు..యోగక్షేమాలు.. కబుర్లు.. ఆట పాటలు.. డాన్సులు.. సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకుల ఉపన్యాసాలు.. సహపంక్తి భోజనాలతో సందడిగా గడిపారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మ నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పద్మశాలి కుల బంధువులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కులస్తులంతా ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు కుల బాంధవులు ఐక్యంగా ఉండి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సోబ్బని సూర్యం, గ్రామ అధ్యక్షుడు సోబ్బని శ్రీను, పడమటి నర్సాపురం గ్రామ అధ్యక్షుడు పెంటి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ గుండా సత్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు తుమ్మ విజయలక్ష్మి, పద్మశాలి సంఘం నాయకులు కొండె వెంకటేశ్వర్లు, కొక్కుల సూరయ్య, కొక్కుల సంతోశ్, కొండె రమేశ్, సోబ్బని లాలయ్య, పోలూరి అప్పయ్య, పోలూరి మురళి, కొండె శ్రీనివాస్, దాసరి నాగయ్య, పోలూరి వెంకటప్పయ్య పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



మంచిర్యాల,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే , మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ కోరారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలో గణేశ్ మండలి నిర్వాహకులతో గురువారం పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. ముల్కల్ల పుష్కర ఘాట్ తో పాటు , గుడిపేట్ ఎల్లంపల్లి బ్యాక్ వాటర్‌లో నిమజ్జనం చేయరాదని అన్నారు.


సీఐ ఆకుల అశోక్ మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ , ఏఎస్సై చాంద్ పాషా, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అందుకే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది: సీఎండీ



హైదరాబాద్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు.

కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబుల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.



# బీమా డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన కొడుకు..

కామారెడ్డి,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): మనుషుల్లో మానవత్వం అడుగంటి పోయింది. వావి వరసలు లేకుండా.. ఆగయిత్యాలకు పాల్పడుతూ.. ఆస్తీ, డబ్బుల కోసం నా అనుకున్న వారిపైనే దారుణాలు చేస్తున్నారు. మానవత్వం మరిచి మానవ మృగాలుగా మారుతున్నారు. దేని కోసం ఎందుకోసం చేస్తున్నారో కూడా.. తెలియకుండా దారుణాలకు ఒడిగడుతున్నారు. తాత్కాలిక అవసరాలకు, ఆనందాలకు అలవాటుపడి తాము మనుషులమే అన్న నిజాన్ని మరిచి మృగాలుగా వ్యవహరిస్తున్నారు. ఆస్తుల కోసం కన్నతల్లిదండ్రులు, తోబుట్టువులుపై కూడా దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఓ ఘటనే.. కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో ఓ కసాయి కొడుకు తల్లిని హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్స్యూరెన్స్ పాలసీ డబ్బుల కోసం గ్రామానికి చెందిన చాకలి రాజు మాతృత్వాన్ని మరచి తన కన్నతల్లి జమునను హతమార్చాడు. అనంతరం జమున ప్రమాదవశాత్తు చనిపోయినట్లు చిత్రీకరించి గ్రామస్తులను నమ్మించాడు. అయితే రాజు ముందుగానే తన తల్లిని చంపాలని నిర్ణయించుకుని జమునపై ఆరు ఇన్స్యూరెన్స్ కంపెనీలలో ఇన్స్యూరెన్స్ చేయించినట్లు పోలీసులు గుర్తించారు. తన తల్లి మరణం అనంతరం రెండు కంపెనీల నుంచి రూ. 80 లక్షల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేసుకున్నట్లు తెలిపారు. మరో కేసులో నిందితుడిగా ఉన్న రాజును విచారించే సమయంలో తన తల్లి హత్య ఉదంతం బయటకు వచ్చిందని పోలీసులు వెల్లడించారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

# ఆంధ్రప్రదేశ్

epaper.krtvnews.com



## టీటీడీలో అన్యమత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



హైదరాబాద్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):అన్యమత ప్రచారం చేసే టీటీడీ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నామని, వారిని విధుల నుంచి తొలగిస్తున్నామని చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. నిర్విరామంగా తిరుమలలో అన్నదానం అందిస్తున్నామని, నిత్యం 2 లక్షల మంది అన్నదానం స్వీకరిస్తున్నారన్నారు. హైదరాబాద్ లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు కూడా సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కొండపై క్యాంటీన్లలో వైసీపీ మాఫియా నడిచిందని, తిరుమలలో హొటళ్లు మాఫియాలా తయారయ్యాయని, దీనిపై లీగల్‌గా ఫైట్ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. త్వరలోనే కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రూ.4 కోట్లు ఖర్చు చేసి ఒంటిమిట్టలో ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు. అలిపిరిలో చెకింగ్ పాయింట్ దగ్గర స్కానర్లను అప్‌గ్రేడ్ చేస్తున్నామని, తిరుమలలో దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ నేరగాళ్లు చొరబడుతున్నారని, 30వేల ఫేక్ వెబ్ సైట్లపై ఫిర్యాదు చేశామన్నారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌నిర్మించాలని ఆలోచన చేస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. శ్రీవారి ప్రసాదాల నాణ్యత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఆహార పదార్థాల టెస్టింగ్‌కోసం ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేశామని, సీఎస్ఐఆర్ ల్యాబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పలువురు నేతలకు నోటీసులు ఇచ్చామన్నారు.

## సొసైటీ కార్యదర్శి అవసరం లేదు.. తొలగించండి: రైతుల డిమాండ్



కాకుమాను,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): గుంటూరు జిల్లా కాకుమాను మండలం రేటూరు సొసైటీ చైర్మన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగిశాక సొసైటీ కార్యదర్శి రాజేశ్ హాజరయ్యారు. ఈ క్రమంలో కార్యదర్శి రోజూ కార్యాలయానికి రావడంలేదని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీ తరఫున రుణాలు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్లలో రేటూరు సొసైటీని నష్టాల్లో ఉంచారని రైతులు నిరసన తెలిపారు. తమకు ఈ కార్యదర్శి అవసరం లేదని, వెంటనే తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు.

## పోలవరం వద్ద భారీగా గోదావరి ప్రవాహం.. 48 రేడియల్ గేట్ల ద్వారా నీటి విడుదల



పోలవరం,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఎగువ నుంచి వరదతో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. చాలా లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ప్రస్తుతం ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 12.2 అడుగుల నీటిమట్టం ఉంది. సముద్రంలోకి 10.44 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి నదీపాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో ప్రయాణం సాగిస్తున్నారు.

మరోవైపు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి ప్రవాహం భారీగా ఉంది. స్పిల్‌వే ఎగువన 32.85 మీటర్లు, దిగువన 24.23 మీటర్ల నీటి మట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 10,39,627 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద కూడా గోదావరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఉదయం 10 గంటల సమయానికి నీటి మట్టం 51.1 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. రెండో ప్రమాద హెచ్చరికను దాటి నదీ ప్రవాహం ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ ఇదే.. క్లారిటీ ఇచ్చిన బొత్స



రాజమండ్రి,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఇక, ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్.. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు.. అలాగైతే ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ..

కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని తాము భావించినా.. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. అయితే, ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## టీటీడీపై కావాలనే బురద చల్లుతున్నారు..



అనంతపురం,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆరోపించారు. ప్రతి నిత్యం దేవస్థానంపై బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. టీటీడీ ప్రతిష్ఠను పెంచేలా చైర్మన్ పని చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు..

వైసీపీ నేతలు టీటీడీపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ.. కాలం గడుపుతున్నారని ఎంఎస్ రాజు ఆరోపించారు. టీటీడీపై ఆరోపణలు చేస్తూ.. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. తిరుపతిలో జిరాక్స్ సెంటర్ పెట్టుకున్న నీకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒక్క రూపాయి కూడా టీటీడీ డబ్బు ఎవరు వాడుకోలేదని స్పష్టం చేశారు. టీటీడీపైన, చైర్మన్ పైన అనవసరంగా బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిక్లరేషన్ ఇవ్వమంటే జగన్ రెడ్డి నానా యాగీ చేస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు జెండా ఎగరవేయని వ్యక్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. టీటీడీ మీద మీరు చేసే ఆరోపణలను నమ్మే స్థితిలో జనాలు లేరని ధీమా వ్యక్తం చేశారు. సామాన్య భక్తులను అనేక సేవల్లో భాగస్వామ్యం చేసేలా టీటీడీ పనిచేస్తుందని ఎంఎస్ రాజు స్పష్టం చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య-శోభిత జంట..



తిరుమల ,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని టాలీవుడ్ స్టార్ జంట దర్శించుకుంది. గురువారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగ చైతన్య , శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన ఈ జంటకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నాగచైతన్య %-% శోభిత జంట స్వామివారిని దర్శించుకుని ఆలయం బయటకు వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం.. కేసీ రెడ్డి ఆస్తుల జప్తుకు సర్కార్ ప్లాన్



ఏపీ ,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనంగా మారిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి ఆస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో అతడు మద్యం అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బుతో భారీగా ఆస్తులు కొనుగోలు చేశాడని సీఐడీ విచారణలో తేలింది. దీంతో రాష్ట్ర సర్కార్ అనుమతితో సీఐడీ, ఏసీబీ ప్రత్యేక కోర్టులో ఆస్తుల జప్తు కోసం పిటిషన్ దాఖలు చేయబోతుంది. దాదాపు 11 కోట్ల రూపాయల విలువైన స్థిరాస్తులు అలాగే, 3 కోట్ల రూపాయల బ్యాంక్ ఖాతాను జప్తు చేయాలని నిర్ణయించింది.

అయితే, సీఐడీ అధికారులు తెలిపినట్లు.. ఈ ఆస్తులు అన్నీ అక్రమ ఆదాయంతోనే సంపాదించినట్లు స్పష్టమైన ఆధారాలు లభ్యమయ్యాయి.. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసులో ఎలాంటి మినహాయింపులు ఇవ్వని తెలిపింది.. చట్టప్రకారం విచారణ కొనసాగుతుందని తెలిపింది. తాజా పరిణామాలతో లిక్కర్ స్కాం కేసు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, ప్రత్యేక కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

## సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం: సీఎం చంద్రబాబు



అమరావతి,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): "పరోపకారం పరమో ధర్మః" అనేది మన భారతీయ ధర్మమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎదుటివారికి, సమాజానికి సేవ చేయడం మన సంస్కృతిలో భాగమని, అందుకే మనది పుణ్యభూమి అయ్యిందని చెప్పారు. మనం బాగుండాలి.. మనతో పాటు నలుగురు బాగుండాలని నాడు "జన్మభూమి" కార్యక్రమం చేపట్టి సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు .అదే స్ఫూర్తితో నేడు "జీరో పావర్టీ – పీ4" కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి వస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిస్తోందని వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల వేంకటేశ్వరస్వామికి 121 కిలోల బంగారం విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, భూరి విరాళాలు తితిదే చేపట్టే విద్య, వైద్యం వంటి సేవలకు ఎంతో ఉపకరిస్తుందని, ఎన్నో సత్కార్యాలకు దోహద పడుతుందన్నారు. డబ్బు సంపాదన కంటే.. దాన్ని తిరిగి సమాజంపై ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తిని, నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అనడంలో సందేహం లేదని చెప్పారు. సమాజంలో సంపద సృష్టించిన ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తిరిగి సమాజం కోసం వెచ్చించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బాదం ప్రవీణ్



ములుగు జిల్లా ప్రతినిధి, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మహేందర్ జీ కి పుష్ప గుచ్ఛము అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ జీ ని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం సి ఎస్ రామ్ పతి , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ , జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసుదేవరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి,వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు


### మరో 78 మందికి జరిమానాలు

**శిక్ష విధించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి**

**వివరాలు వెల్లడించిన తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్**



వికారాబాద్, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మందుబాబులకు వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ హర్ష చౌదరి షాక్ ఇచ్చారు. ఇద్దరు నిందితులకు జైలు శిక్ష, మరో 78 మందికి జరిమానాలు విధించారు. ఈ విషయాన్ని గురువారం తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన



పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గొర్ల స్టాలిన్ కు 3 రోజులు జైలు శిక్షతో పాటు 3 వేల రూపాయల జరిమానా, అదేవిధంగా తాండూర్ మండలం ఎల్మకన్నె గ్రామానికి చెందిన నడిమింటి శ్రీనివాస్ కు 2 రోజుల జైలు శిక్షతో పాటు 3 వేల రూపాయల జరిమాన విధించారని వెల్లడించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 78 మందికి 1లక్ష 43వేల రూపాయలు జరిమాన విధించారని తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరిత్య చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ బీమా చెక్కు అందజేత..!

### డి ఎం వరప్రసాద్



చిట్యాల, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ నందు 35వేల వార్షిక ప్రీమియంతో ఆరు సంవత్సరాల క్రితం పాలసీ చేయగా ఆ పాలసీకి సంబంధించిన బీమా క్లైమ్ 10 లక్షల ఇరవై వేల రూపాయలు పెన్షన్ తో కలిపి నామిని అయినటువంటి చింతకింది రవికి మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వరంగల్ డిఎం వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పాలసీలు చేసుకోవాలని కోరారు అనంతరం పరకాల బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ఆదాయానికి తగినంత బీమా ప్రతి కుటుంబానికి ఉండాలని ఏదైనా ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా ఉంటాయని ఉన్నారు ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ అల్లం రాజు జంగిలి అనూష రాజేందర్ తిరుపతి స్వస్థ ఉద్యోగులు సందీప్ అనిల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ దంపతులపై దాడిచేసిన వెంటనే శిక్షించాలని,ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో జైదుపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం,జిల్లా అధ్యక్షులు అనసూయ




వికారాబాద్, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం నాగారం గ్రామంలో హోటల్ మహిళ పై దాడి చేసిన రాస్నం గ్రామానికి చెందిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో జైదు పల్లి గ్రామాల్లో నిరసనలు చేసిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనసూయ డిమాండ్ డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో13/08/25 రోజు సాయంత్రం 4గంటలు హోటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హోటల్ యజమాని భారతమ్మ ఆమె భర్తపై, గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసి పంపేందుకు ప్రయత్నించిన రాస్నం గంజాయి నిందితులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని ఐద్వా మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నాగారం గ్రామంలో హోటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మపై దాడి చేస్తుండగా అడ్డుకున్న భర్త అంజిలయ్యపై కర్రలతో రాళ్లతో దాడి చేసి, చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య, బాలరాజు వీరి అనుచరులు 20మంది కలిసి దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చేప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి 2వ సారి 20మందికి పైన వచ్చి దాడి చేస్తుండగా అడ్డుపడిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అనేకమంది గాయాలపాలు అయినారు. ధారూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీసులను అడిగితే 9రోజులుగా నిందితులంకోసం అందరం కలిసి గాలిస్తున్నామని దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము,అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా ఎస్పీకి పిర్యాదు చేశాము. అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.గంజాయి అమ్ముకునే వ్యక్తులు హోటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు,నమోదు చెయ్యాలని,మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. లేనిచో జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందు ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరహార దీక్షకు దిగుతమన్నారు,ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా నాయకులు,పీటల లక్ష్మి శాంతమ్మ ఎం.వెంకటమ్మ పర్వతమ అనురాధ లక్ష్మీ జి, లక్ష్మి ఇందిరమ్మ బి,వెంకటమ్మ కిష్టమ్మ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో వెంటనే రుణాలు అందించాలి....!!

**యూనియన్ బ్యాంక్ మేనేజర్ వైఖరి మార్చుకోవాలి**

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్**



చిట్యాల, ఆగస్టు 21 ( క్రాంతి న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో నిరుపేద రైతులకు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుని కొత్త రుణాలను ఇవ్వాలి కానీ క్రాప్ లోన్ ఉన్న రైతులందరూ గత సంవత్సరం తీసుకున్న అప్పు వడ్డీ కలిపి కడితేనే మళ్లీ రుణాలు ఇస్తానంటూ అంటున్న మేనేజర్ వైఖరి మార్చుకొని రైతులకు పెట్టుబడి సీజన్ లో ఎంతో ఉపయోగపడే క్రాప్ లోన్ వడ్డీ కట్టించుకుని కొంత పెంచి రుణం ఇవ్వాలి కానీ అసలు వడ్డీ కడితేనే రుణం ఇస్తామనడం బాధాకరమైన విషయం రైతులు ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెడితే పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అనేక మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు నిరుపేద రైతులను ఆలోచించి వడ్డీ కట్టిన వారందరికీ క్రాప్ లోన్ రెన్యువల్ చేసి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉన్నాం కొత్త రుణాలు ఎకరానికి 50,000 చొప్పున ఇవ్వాలని రైతులను ప్రైవేటు వ్యక్తుల అప్పుల బాధ నుండి కాపాడాలని అన్నారు వడ్డీ అసలు కడితే రుణం ఇస్తామని బ్యాంక్ మేనేజర్ అనడం వల్ల మధ్య దళారి వ్యవస్థను రైతులు అనుసరించి వారి ద్వారా రెన్యువల్ చేసుకునే పరిస్థితి వచ్చినది మధ్య దళారులు రైతుల దగ్గర కట్టిన డబ్బులకు అధిక వడ్డీ వసూలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు దీనికి ప్రధానంగా బ్యాంకు మేనేజర్ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రోత్సహించిన వారు అవుతున్నారు తక్షణమే వడ్డీ కట్టిన రైతులందరికీ రెన్యువల్ చేసి సకాలంలో రుణాలు అందించాలని కొత్త రుణాలు ఇవ్వాలని లేకపోతే రైతులతో ఆందోళన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఆకునూరి జగన్ తదితరులుపాల్గొన్నారు.

## గ్రామాల సరిహద్దుల గుర్తింపు కొరకు సర్వే షురూ

### ఏ డి సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి,ఎం రాంరెడ్డి



వికారాబాద్, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): పరిపాలనా సరిహద్దుల డేటాబేస్ (ఏ బి డి బి) లో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా వారు మొదటగా వికారాబాద్ జిల్లా ను పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి, వికారాబాద్ జిల్లాలో గల అన్ని గ్రామ సరిహద్దులను సర్వే చేయుట కొరకు నిర్ణయించినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలో మొదటగా వికారాబాద్ మండలంలో 21-08-2025 నుండి ప్రారంభించడం జరిగింది.ఏ డి సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఎం,రామ్ రెడ్డి తెలిపినారు.

## సింగరేణి మండలం లో మరియు గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ. ఆధ్వర్యంలో



కారేపల్లి, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): తేదీ 21 8 2025 రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు సింగరేణి మండలం కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీస్ లో సూపర్డెంట్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గుగులోతు తేజ నాయక్. మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మరియు మునిసిపాలిటీ సంబంధించిన ప్రభుత్వ స్థానిక సంస్థల నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండి మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు మరియు ఈగలు దుర్వాసన విపరీతంగా పెరిగి అనారోగ్యాలకు ప్రజలు గురవుతున్నారు. కాబట్టి ఎంపీడీవో గారు తక్షణమే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేయాలని ఖమ్మండివిజన్ నాయకుడు గుగులోతు. తేజ నాయక్ ఎంపీడీవో ఆఫీస్ లో ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో. అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడు. పులకని సత్తిరెడ్డి. రైతు సంఘం నాయకులు. వడ్డే వెంకటేశ్వర్లు. రావుల నాగేశ్వరావు. ధరావత్ సక్రు నాయక్.కోయిల శ్రీనివాసరావు (డ్రైవర్) తదితరులు పాల్గొనడం జరిగింది.

## వికారాబాద్ వరకు ఎంఎంటీఎస్ రైలు పొడిగించాలని, వికారాబాద్ జిల్లా ప్రజల డిమాండ్,

వికారాబాద్, 21 ఆగష్టు (క్రాంతి న్యూస్): వికారాబాద్ జిల్లా ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎంఎంటీఎస్ రైలు వికారాబాద్ రైల్వే స్టేషన్ వరకు రావాలని కోరుకుంటున్నారు, అయితే, రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ఈ హామీని ఇచ్చి, ఆ తర్వాత మరచిపోతున్నారని వికారాబాద్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ పట్టణం నుండి ప్రతిరోజూ సుమారుగా 2 వేల మందికి పైగా ప్రజలు హైదరాబాద్‌కు ఉద్యోగాలు, చదువులు, ఇతర అవసరాల కోసం రాక పోకలు సాగిస్తున్నారు. కానీ సమయానికి రైళ్లు అందుబాటులో లేకపోవడంతో, ఉన్న ఎక్స్‌ప్రెస్ రైళ్లలోనే ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో రద్దీ ఎక్కువ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. "ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తారు, తర్వాత మాత్రం వికారాబాద్ ప్రజల సమస్యలను పట్టించుకోరని" స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రస్తుతం ఉన్న ఎంపీ మరియు రాజకీయ నాయకులు చొరవ తీసుకొని, ఎంఎంటీఎస్ రైలును వికారాబాద్ వరకు పొడిగించే చర్యలు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.



# కాళ్ల వాపులను తగ్గించే సులువైన ఇంటి చిట్కాలు



హెల్త్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఎక్కువ సేపు నిలబడినా. ఎక్కువ గంటల పాటు కూర్చున్నా వెంటనే కాళ్ల వాపులు వచ్చేస్తుంటాయి. 40 ఏళ్లు దాటిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనబడుతుంది. ఈ ఇబ్బంది ఓసారి మొదలైందంటే తరచూ వస్తూనే ఉంటుంది. కాళ్లు విపరీతంగా వాపునకు గురవుతాయి. కాళ్లలో చర్మం గుంటలు పడుతుంది. విపరీతంగా నీరు వచ్చి చేరడం వల్ల ఇలా వాచినట్టుగా కనిపిస్తాయి. దీన్నే మెడికల్ పరిభాషలో ఎడీమా అంటారు. ఈ సమస్యను తగ్గించుకోడానికి ఎన్నో మందులు అందుబాటులో ఉంటాయి. అయితే..కేవలం మెడిసిన్స్ తోనే కాదు. కొన్ని జాగ్రత్తలతో కూడా ఈ ఇబ్బందిని తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలేంటి. ఏం చేస్తే కాళ్ల వాపులు తగ్గుతాయో తెలుసుకుందాం.

### కాళ్ల వాపులు

కాళ్ల వాపులు అనేది చాలా మందిలో కనిపించే సమస్య. ఎక్కువ గంటల పాటు ఎక్కువగా నిలబడే ఉద్యోగాలు చేసే వాళ్లు, లేదా ఒకే పొజిషన్ లో ఎక్కువ సమయం పాటు కూర్చుని పని చేసే వాళ్లలో ఈ ఇబ్బంది వస్తూ ఉంటుంది. ఇక అధిక బరువు ఉన్న వారిలోనూ కామన్ గా కనిపించే సమస్య ఇది. కాళ్లు, మడమల కండరాలలో ఎక్కువ మొత్తంలో నీరు చేరుకున్నప్పుడు ఇలా వాపులు వస్తాయి. అంటే..శరీరంలోని నీరు సరైన విధంగా బయటకు వెళ్లకపోవడం వల్ల వచ్చే ఇబ్బంది ఇది. చాలా సందర్భాల్లో ఇది హానికరం కాకపోవచ్చు. కానీ మరీ తరచూ వస్తున్నా, వాపునకు గురైన ప్రతిసారీ నొప్పి, అసౌకర్యంగా అనిపించినా వెంటనే అప్రమత్తం కావాలి. అయితే.. ఈ సమస్యను మందులతోనే కాకుండా కొన్ని చిన్న పాటి జాగ్రత్తలతోనూ పరిష్కరించుకోవచ్చు. అవేంటో వరుసగా తెలుసుకుందాం.

### నిద్రపోయినప్పుడు

నిద్రపోయినప్పుడు కాళ్లను చక్కగా ఉంచుతారు. అలా కాకుండా కాళ్ల కింద దిండు పెట్టుకుని పాదాలు కాస్తంత పైకి లేచి ఉండేలా చూసుకోవాలి. దీన్నే ఎలివేషన్ అంటారు. అంటే..అలా పైకి లేపి ఉంచడం వల్ల ఎక్కువగా నీరు మొత్తం పాదాల్లోనే పేరుకుపోకుండా ఉంటుంది. ఈ నీరంతా కాళ్లలోనే ఉండకుండా అది క్రమంగా గుండె వైపునకు సరఫరా అయ్యేందుకు ఈ చిట్కా ఉపయోగపడుతుంది. ఇక కూర్చున్నప్పుడు కూడా పూర్తిగా కాళ్లను వేలాడేసినట్టుగా కాకుండా కింద ఏదైనా స్టూల్ పెట్టుకుని దానిపైన కాళ్లు ఉంచాలి. ఇలా చేయడం వల్ల కూడా నీరు వచ్చి చేరడం అనేది తగ్గుతుంది. ఇక దీంతో పాటు సాక్స్ ద్వారా కూడా సమస్యను తగ్గించుకోవచ్చు. కంప్రెషన్ సాక్స్ అని మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. వీటిని తొడుక్కోవడం వల్ల రక్త సరఫరా మెరుగవుతుంది. అయితే వైద్యుల సలహా తరవాతే ఈ జాగ్రత్త పాటించాలి.

### మసాజ్ ద్వారా

మసాజ్ ద్వారా కూడా ఎడీమాని తగ్గించుకోవచ్చు. తరచూ పాదాలను మసాజ్ చేయడం ద్వారా రక్త సరఫరా మెరుగవుతుంది. ముఖ్యంగా ఇన్ఫ్లమేషన్ తగ్గిపోయి నొప్పి నుంచి కాస్తంత రిలీఫ్ వస్తుంది. చేతులతో మసాజ్ చేసుకోవచ్చు. లేదా ప్రత్యేకంగా మసాజ్ రోలర్స్ అందుబాటులో ఉంటాయి. వాటితో మసాజ్ చేసుకున్నా సరిపోతుంది. లావెండర్ లేదా పెప్పర్ మింట్ ఆయిల్ లాంటి వాటితో మసాజ్ చేసుకుంటే ఇంకా ఎఫెక్టివ్ గా ఉంటుంది. ఈ ఆయిల్స్ లో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేషన్ గుణాలు కీళ్ల వాపులు తగ్గిస్తాయి. నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అయితే..మసాజ్ చేసినప్పుడు మాత్రం గుండె వైపుగా అంటే..పాదాల్లో కింద నుంచి పై దిశగా మసాజ్ చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల నీరంతా సరైన విధంగా గుండె వైపునకు సరఫరా అవుతుంది. క్రమంగా వాపులు తగ్గిపోతాయి.

### వ్యాయామాలు

కాళ్లపై మరీ ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉండే వ్యాయామాలు చేయడం మంచిది. అంటే యోగా, వాకింగ్ లాంటివి బెటర్. సైక్లింగ్ చేసినా సరిపోతుంది. ఎక్కువ బరువులు మోసే వ్యాయామాలు మాత్రం చేయకూడదు. ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం నిలబడడం లాంటివి తగ్గించాలి. కాస్త కదలికలు ఉంటే తప్ప కాళ్ల వాపులు తగ్గవు. వాకింగ్ చేసేటప్పటైతే ముందుగా కాస్తంత నెమ్మదిగా మొదలు పెట్టాలి. ఒకేసారి ప్రెజర్ పడేలా నడవడం అసలు మంచిది కాదు. దీంతో పాటు బాడీ ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవడం మంచిది. శరీరంలో అధికంగా ఉన్న నీటిని బయటకు పంపేందుకు నీళ్లతోనే పరిష్కారం చూసుకోవాలి. డీహైడ్రేట్ అయితే ఉన్న నీరంతా అలాగే ఉండిపోతుంది. ఫలితంగా వాపులు ఇంకా ఎక్కువయ్యే ముప్పు ఉంటుంది. అందుకే ఎక్కువగా నీరు తీసుకోవాలి. జ్యూస్ లు కూడా తాగుతుండాలి. ఆల్కహాల్, కఫైన్ డ్రింక్స్ పూర్తిగా అవాయిడ్ చేయడం మంచిది.

### డైట్ విషయంలో జాగ్రత్త

డైట్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. దీంతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవన్నీ ఇన్ ఫ్లమేషన్ ని తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగ్గా ఉండేలా చూస్తాయి. ఫిష్, నట్స్, సీడ్స్ తో పాటు ఆకు కూరలు తీసుకుంటే చాలా మంచిది. ఇక ఉప్పు వాడకాన్ని తగ్గించడం చాలా మంచిది. సోడియం ఎక్కువైతే శరీరంలో నీరు చేరడం ఎక్కువవుతుంది. అందుకే..సాల్ట్ ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్ ని పక్కన పెట్టాలి.

# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు.. మంచిగా పడుకోవాలంటే పేరెంట్స్ ఈ టిప్స్ పాటించాలి!



హెల్త్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది.

కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి.

ఇక స్క్రీన్ టైమ్ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు. ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

### ఎవరెవరికి ఎంతెంత?

ఏడాదిలోపు పసిపిల్లలకు.. రోజుకు 12 నుంచి 16 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

ఏడాది నుంచి రెండేళ్ల చిన్నారులు 11 నుంచి 14 గంటలు నిద్రపోవాలి.

మూడు నుంచి ఐదేళ్లలోపు వారికి .. రోజుకు 10 నుంచి 13 గంటలు నిద్రపోతే ఆరోగ్యం.

పాఠశాలకు వెళ్లే ఆరు నుంచి పన్నెండేళ్ల పిల్లలు రోజుకు 9 నుంచి 12 గంటలు నిద్రపోవాలి.

యుక్త వయసులోకి వచ్చిన వారు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల వరకు నిద్రించాలి.

### మంచి నిద్ర రావాలంటే..

పిల్లలు మంచి నిద్రపోయేలా వారి వయసుకు తగ్గట్లుగా కొన్ని అలవాట్లు చేయాలి. పడుకునే ముందు పిల్లలు రిలాక్స్ కావాలి. 'బెడ్ రొటీన్స్'ను అలవాటు చేయాలి.

చిన్నారుల రాత్రి భోజనాన్ని త్వరగా ముగించాలి. అలాగే, రాత్రిపూట డిన్నర్ లైట్గా ఉండేలా చూసుకోవాలి.

రాత్రిపూట నిద్రపోవడానికి మారాం చేసే పిల్లలకు పెరుగన్నం, అరటిపండును తినిపిస్తే.. త్వరగా పడుకునే అవకాశం ఉంటుంది.

పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే.. త్వరగా నిద్రపోతారు.

ఇంట్లో అందరూ ఒకే సమయానికి నిద్రపోతే.. వారితోపాటు పిల్లలూ నిద్రలోకి జారుకుంటారు.

సాయంత్రంపూట పిల్లలు ఔట్డోర్ గేమ్స్లో పాల్గొనేలా చూడాలి. దీనివల్ల వారి శరీరం అలిసిపోయి.. త్వరగా నిద్రపోవడానికి ఆస్కారం ఉంటుంది.

## ఆసియా కప్ కోసం.. ఫేవరేట్ జట్టును ప్రకటించిన సునీల్ గవాస్కర్..! హిట్టర్లకు దక్కని ఛాన్స్..!

స్పోర్ట్స్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ ఆసియా కప్-2025 కోసం తనకు ఇష్టమైన 11 మంది సభ్యులతో జట్టును ప్రకటించాడు. ఆయన జట్టులో పలువురి ఆటగాళ్ల పేర్లు మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. హిట్టర్లకు చోటు కల్పించలేదు. గవాస్కర్ టీమ్ క్రికెట్ అభిమానులతో పాటు పండితులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. గవాస్కర్ ప్లేయింగ్-11లో అనుభవం, కొత్తవారికి పెద్దపీట వేశారు. టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే బ్యాట్స్‌మెన్ ఉన్నప్పటికీ.. బౌలింగ్ లైనప్‌లో వైవిధ్యం కనిపించింది. సంజు శాంసన్‌కు గవార్కర్ ప్లేయింగ్-11లో ఓపెనింగ్ నుంచి తప్పించి.. ఆ బాధ్యతలను అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడు, నాలుగు స్థానాల్లో బ్యాటింగ్ బాధ్యతలను అప్పగించారు.

అయితే, గవాస్కర్ ఐదోస్థానంలో శాంసన్‌కు వికెట్ కీపర్‌గా బాధ్యతలు అప్పగించి అందరికీ షాక్ ఇచ్చారు. జితేష్ శర్మను గవాస్కర్ జట్టులో చోటివ్వలేదు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లను ఆల్ రౌండర్ల కేటగిరిలో ఎంపిక చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే జట్టులో ఇద్దరు స్పెషలిస్ట్ స్పినర్లకు ఛాన్స్ ఇచ్చారు. ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు, స్పిన్ బాధ్యతలను కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అప్పగించారు. గవాస్కర్ జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పినర్లతో సమతూకంగా ఉంది. దాంతో పాటు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ సైతం పార్ట్‌టైమ్ స్పిన్ బౌలింగ్ చేయగల నైపుణ్యం ఉంది. అయితే, గవాస్కర్ తన జట్టులో నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. శివం దుబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, రింకు సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. జట్టులో సీనియర్, యువ ఆటగాళ్లకు సమతూకంతో జట్టును ఎంపిక చేసేందుకు గవాస్కర్ ప్రయత్నించారు.

గవాస్కర్ 11 మంది సభ్యుల జట్టు ఇదే..

అభిషేక్ శర్మ
శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్)
తిలక్ వర్మ
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్)
సంజు శాంసన్ (వికెట్ కీపర్)
హార్దిక్ పాండ్యా
అక్షర్ పటేల్
అర్ష్‌దీప్ సింగ్
జస్‌ప్రీత్ బుమ్రా
వరుణ్ చక్రవర్తి
కుల్దీప్ యాదవ్



సెప్టెంబర్ 28న ఆసియా కప్ ఫైనల్..

ఈ ఏడాది ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలుకానున్నది. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న జరుగనున్నది. ఈ ఏడాది యూఏఈ వేదికగా ఆసియా కప్ జరుగనున్నది. టోర్నీ టీ20 ఫార్మాట్‌లో నిర్వహించదనుండడం విశేషం. ఈ టోర్నీ కోసం ఇప్పటికే భారత్, పాకిస్తాన్‌తో పాటు పలు జట్లు తమ టీమ్‌లను ప్రకటించాయి. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో భారత్ ఆసియా కప్‌ను ప్రారంభిస్తుంది. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య గ్రూప్ మ్యాచ్ ఆదివారం (సెప్టెంబర్ 14) దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగనున్నది. టోర్నమెంట్‌లో భారత్, పాక్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సెప్టెంబర్ 21న జరిగే సూపర్ 4 మ్యాచ్‌లలో మళ్లీ రెండు జట్లు తలపడే అవకాశం ఉంది. గ్రూప్ దశలో భారత్ మూడో మ్యాచ్‌ను ఒమన్‌తో ఆడుతుంది.

## 1997 తర్వాత ఇదే మొదటిసారి.. భారత జట్టుకు మేనేజర్‌గా తెలుగోడు!

స్పోర్ట్స్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఆసియా కప్ 2025లో బరిలోకి దిగే భారత జట్టుకు తెలుగోడు పీవీఆర్ ప్రశాంత్ మేనేజర్‌గా నియమితులయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి క్రికెట్ జట్టుకు ప్రశాంత్ ప్రాతినిధ్యం వహించారు. భీమవరానికి చెందిన ప్రశాంత్.. ఆంధ్ర క్రికెట్



అసోసియేషన్ (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 1997 వెస్టిండీస్ పర్యటనలో భారత జట్టుకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా డీవీ సుబ్బారావు వ్యవహరించారు. 28 ఏళ్ల తర్వాత ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి అవకాశం దక్కింది.యూఏఈలో సెప్టెంబర్ 9న ఆసియా కప్ 2025 ఆరంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న జరగనుంది. అఫ్గానిస్థాన్, హాంకాంగ్ పోరుతో టోర్నీ ప్రారంభం కానుంది. భారత్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ టోర్నీ కోసం 15 మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగాడు. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో తెలుగు ఆటగాడు తిలక్ వర్మకు చోటు దక్కింది. దాంతో ప్రస్తుతం భారత జట్టులో ఇద్దరు తెలుగోళ్లు ఉన్నారు.

## అతడు అడిగితే నా ప్రాణాన్ని కూడా ఇచ్చేస్తా.. ఇర్ఫాన్ పఠాన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



స్పోర్ట్స్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్): మైదానంలో బంతితో విధ్వంసం సృష్టించి, ప్రత్యర్థులను బ్యాట్‌తో వణికించిన ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్. భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ 2006లో కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఓవర్లోనే హ్యాట్రిక్ తీసి సంచలనంగా మారాడు. అద్భుతంగా స్వింగైన బంతులకు సల్మాన్ బట్, యూనస్ ఖాన్, మహ్మద్ యూసుఫ్‌ను ఔట్ అవ్వడం అభిమానులను విస్మయానికి గురిచేసింది. అప్పట్లో హ్యాట్రిక్ అంటే పెద్ద విషయం. అందులోనూ టెస్ట్ మ్యాచ్, మొదటి ఓవర్ అంటే మాములు విషయం కాదు. అందుకే క్రికెట్ అభిమానులు ఇప్పటికీ ఇర్ఫాన్ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటారు. అయితే తాజాగా సోదరు యూసఫ్ పఠాన్‌తో తనకున్న అనుబంధాన్ని ఇర్ఫాన్ వెల్లడించాడు.

తాజాగా యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా బాల్యంలో మీరు ఎప్పుడైనా గొడవ పడ్డారా? అని యాంకర్ అడగగా.. ఇర్ఫాన్ తన చిన్ననాటి జ్ఞాపకాన్ని వివరించాడు. 'ఒకసారి మా ఏరియా మాండ్వి నగర్‌లో మా అన్నయ్య యూసఫ్ పఠాన్ ఓ వ్యక్తితో గొడవ పడ్డాడు. అన్నయ్య చిరిగిన బట్టలతో ఇంటికి వచ్చాడు. అది చూసి నేను ఆవేశంతో పరిగెత్తాను. ఇద్దరం కలిసి ఆ వ్యక్తిని రోడ్డు మీద చితకబాదాం. అప్పుడు మాకు 10-12 ఏళ్లు ఉంటాయి. అదృష్టవశాత్తూ ఆ అబ్బాయి తండ్రి మా నాన్న స్నేహితుడు. దాంతో మాపై పోలీస్ కేసు కాలేదు. మేము బతికి బయటపడ్డాము' అని ఇర్ఫాన్ తెలిపాడు. గొడవ దేని గురించి అని యాంకర్ అడగగా... 'ఇక్కడ గొడవకు కారణం ముఖ్యం కాదు. మా అన్నయ్యకు గొడవ జరిగింది. ఏది ఒప్పు, ఏది తప్పు అనే అవసరం లేదు. అన్నయ్య రమ్మంటే వెళ్లాల్సిందే. కొన్నిసార్లు కారణం చెప్పాల్సిన అవసరం ఉండదు' అని బదులిచ్చాడు.

'నా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చూశాను. చాలా మంది స్నేహితులు నా జీవితంలోకి వచ్చి వెళ్లారు. ఓ వ్యక్తి మాత్రం ఎప్పుడూ నా పక్కనే ఉన్నాడు. అతడే నా సోదరుడు. యూసఫ్ నా సోదరుడు మాత్రమే కాదు.. నా ప్రాణం, జీవితం. యూసఫ్ కోసం నా ప్రాణాన్ని త్యాగం చేయగలను. అలాంటి పరిస్థితిని ఎప్పుడూ రాదని నాకు ఖచ్చితంగా తెలుసు. నాకు ఇది కావాలని అతనికి తెలిస్తే.. అన్నయ్య దానిని ఎప్పటికీ అడగడు. నేను 100 రూపాయలు సంపాదించినా.. అందులో 50 రూపాయలు అన్నయ్యవే. నాకు ఏమీ చెప్పకుండానే అన్నయ్య 100 రూపాయలు సంపాదిస్తే.. అందులో 50 రూపాయలు నావే. ఈ వ్యవస్థ మా ఇంట్లో ఉంది. దీనంతటికీ కారణం మా నాన్న' అని ఇర్ఫాన్ పఠాన్ తన అనుబంధాన్ని తెలిపాడు.

## అత్యుత్తమ యంగ్ టాలెంట్.. టాప్‌లో జైస్వాల్.. 16వ స్థానంలో వైభవ్ సూర్యవంశీ



స్పోర్ట్స్ న్యూస్,21 ఆగస్టు (క్రాంతి న్యూస్):ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ యంగ్ టాలెంట్ ఎవరనే అంశంపై విజ్డన్ సంస్థ ఇటీవల ఓ సర్వే నిర్వహించింది. ఇందులో 23 అంతకంటే తక్కువ వయసు క్రికెటర్లను పరిగణలోకి తీసుకుంది. ఈ విభాగానికి సంబంధించి 40 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి, ర్యాంకింగ్స్ ఇచ్చింది. ఈ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ (22) అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

ఈ జాబితాలో జైస్వాల్‌తో పాటు మరో 8 మంది భారత యువ ఆటగాళ్లు చోటు దక్కింది. సాయి సుదర్శన్ 9, నితీశ్ కుమార్ రెడ్డి 12, తిలక్ వర్మ 14, వైభవ్ సూర్యవంశీ 16, హర్షిత్ రాణా 21, రియాన్ పరాగ్ 27, ముషీర్ ఖాన్ 31, మయాంక్ యాదవ్ 33 స్థానాల్లో నిలిచారు.

ఈ ర్యాంకింగ్స్ కేవలం గణాంకాల ఆధారంగానే కాకుండా ఒత్తిడిలో రాణించడం, భయం లేకుండా బంతిని బాదడం, పరిణితి ప్రదర్శించడం, బంతిని అత్యంత వేగంగా సంధించడం, బంతిని ఇరు వైపులా స్వింగ్ చేయడం వంటి పలు అంశాలను పరిగణలోకి తీసుకొని కేటాయించారు. ఈ జాబితాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 16వ స్థానాన్ని దక్కించుకొని ప్రత్యేక ఆకర్షనగా నిలిచాడు.

# “ఆత్మకథ” చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం



వారాహి ఎంటర్టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న “ఆత్మకథ” చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జెమిని సురేష్ ప్రధాన పాత్రలో, అఖిల నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ, “ఇది నా తొలి సినిమా. నా 18 ఏళ్ల కల నెరవేరుతుంది. మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. అమ్మ చేతిలో తొలి క్లాప్ వేయించడం నాకు ఎంతో ప్రత్యేకం” అని అన్నారు.నటులు సమ్మట గాంధీ, బలగం విజయలక్ష్మి, తాగుబోతు రమేష్, ధనరాజ్, మహేశ్ విట్ట, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రానికి ఎం.వి. గోపి ఛాయాగ్రాహకుడిగా, రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేస్తున్నారు. సంగీతాన్ని 6వ తరగతి విద్యార్థి అయిన శ్రేయాస్ అందిస్తున్నారు.నిర్మాతగా సోమేశ్వరరావు వ్యవహరిస్తుండగా, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్, జెమిని కిరణ్, ఇతర ప్రముఖుల సమక్షంలో చిత్ర ప్రారంభోత్సవం జరిగింది.

తారాగణం: జెమిని సురేష్, అఖిల నాయర్, సమ్మట గాంధీ, బలగం విజయలక్ష్మి, ధనరాజ్, తాగుబోతు రమేష్, నూకరాజు, గుర్రపు విజయ్ కుమార్ తదితరులు.

సాంకేతిక బృందం: దర్శకత్వం – శ్రీనివాస్ గుండ్రెడ్డి, సినిమాటోగ్రఫీ – ఎం.వి. గోపీ, సంగీతం – శ్రేయాస్, ఎడిటింగ్ –రాఘవేంద్ర రెడ్డి.

# “వీరాభిమాని” మూవీ ఈ నెల 22న గ్రాండ్ రిలీజ్ - మెగాస్టార్ 70వ పుట్టినరోజుకు స్పెషల్ గిఫ్ట్




మెగాస్టార్ చిరంజీవి గారిపై ఎంతో ప్రేమతో రూపొందించిన చిత్రం “వీరాభిమాని” ఈ నెల 22న ఆయన 70వ పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైంది. ప్రముఖ సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రంలో హీరోగా నటించగా, “ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్” అన్న ట్యాగ్‌లైన్‌తో దర్శకుడు రాంబాబు దోమకొండ ఈ సినిమాను రూపొందించారు.ఏపీ, తెలంగాణలో మెగాభిమానుల కోసం. 70 థియేటర్లలో ఉచిత ప్రదర్శన చేయబోతున్నారు .

సంగీతం: పాటలు – డ్రమ్స్ రాము, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ – మణిశర్మ

కీలక పాత్రలు: అజయ్ ఘోష్, అన్నపూర్ణమ్మ, అక్సాఖాన్

నిర్మాతలు: ఎస్.కే. రెహ్మాన్, కంద సాంబశివరావు

హైదరాబాద్‌లో జరిగిన ప్రీమియర్ షోకి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సురేష్ కొండేటి, “చిరంజీవి గారు నాకు దేవుడితో సమానం. ఆయన పుట్టినరోజున ఈ సినిమా విడుదల కావడం నా అదృష్టం,” అన్నారు.

దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ, “ఒక అభిమాని ఎంతదాకైనా వెళతాడన్న భావనతో రూపొందిన సినిమా ఇది. మేం అందరం మెగాభిమానులమే కాబట్టి ఈ సినిమా ఓ నిజమైన గిఫ్ట్.”“వీరాభిమాని” అనే పేరుకు తగ్గట్టుగానే, ఈ చిత్రం మెగాభిమానులకు విశేషంగా కనెక్ట్ అయ్యేలా తయారైంది. ప్రేక్షకులు, అభిమానులు అందరూ ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.

# నా పిల్లలు అలా పేరు తెచ్చుకోవాలని కోరుకోలేదు: మోహన్‌లాల్

మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ కుమార్తె విస్మయ ‘తుడక్కమ్’ చిత్రంతో వెండితెరకు పరిచయం కాబోతున్న విషయం తెలిసిందే. ఆమె అరంగేట్రం గురించి మోహన్‌లాల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ పరిశ్రమలో రాణించాలంటే కుటుంబ నేపథ్యం ఒక్కటే ఉంటే సరిపోదని ప్రతిభ కూడా ముఖ్యమన్నారు.


ఇప్పటికే మోహన్‌లాల్ కుమారుడు ప్రణవ్ 2018లోనే సినీరంగంలోకి ప్రవేశించారు. ఇప్పుడు ఈ అగ్రనటుడి కుమార్తె విస్మయ ‘తుడక్కమ్’తో ప్రేక్షకులను పలకరించనున్నారు. పిల్లలు ఇండస్ట్రీలోకి రావడం గురించి మోహన్‌లాల్ మాట్లాడారు. “విస్మయకు నటనపై ఆసక్తి ఉందని ఎప్పుడో చెప్పింది. కానీ, నా పిల్లలు కాబట్టి గొప్పవారు కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. వారి ప్రతిభతో గుర్తింపు తెచ్చుకుంటే అది వారి భవిష్యత్తుకే మంచిది. వాళ్లు ఇండస్ట్రీకి వస్తామన్నప్పుడు కూడా ఇదే మాట చెప్పాను” అని తెలిపారు.

ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఎన్నిక కావడంపై మోహన్‌లాల్ హర్షం వ్యక్తం చేశారు. ‘అమ్మ’కు ఎప్పుడూ తాను సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ అసోసియేషన్‌లో 560 మంది సభ్యులు ఉన్నారని కొత్తవాళ్లు రావాలని ఆయన పేర్కొన్నారు. దీనికి ఎవరు అధ్యక్షులుగా ఉన్నా వాళ్లకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.





# రాజసులోచనకు గాయం... ఎన్టీఆర్ చికిత్స



‘సొంతవూరు’ (1959) సినిమా షూటింగ్ జరుగుతోంది. ఇది ఘంటసాల తీసిన రెండో సినిమా. రాజసులోచన నాయిక. ఆ రోజు సెట్‌లో ఒక పక్క షూటింగ్ జరుగుతున్నా ఇంకో పక్క వేరో చిత్రానికి సెట్టు కడుతున్నారు. ఆ మేకులూ, చెత్తా ఇటూ పడుతున్నాయి. రాజసులోచన షాట్ ముగించుకుని వస్తూ ఉంటే కాల్లో ఏదో గుచ్చుకున్నట్లు అనిపించింది.

ఏదో అనుకుని, వచ్చి ఎన్టీఆర్ పక్కనే కుర్చీలో కూర్చొన్నారు. రామారావు ఐస్ వేసిన కూల్‌డ్రింక్ తెప్పించుకుని తాగబోతుండగా, దృష్టి రాజసులోచన పాదం మీద పడింది. రక్తం కారుతోంది! ఆమె గమనించలేదు. వెంటనే ఎన్టీఆర్ తన చేతిలో ఉన్న డ్రింక్‌ని, అలా కొద్ది కొద్దిగా ఆమె పాదం మీద పోశారు. చేతి గుడ్డతో వత్తారు. “అయ్యో నేను చూసుకోలేదు. ధన్యవాదాలు” అన్నారు రాజసులోచన.

# తెరపై విఠాబాయిగా శ్రద్ధా కపూర్!

‘స్త్రీ 2’తో భారీ విజయాన్ని సొంతం చేసుకొని విమర్శకుల ప్రశంసలు అందుకుంది బాలీవుడ్ అందాల తార శ్రద్ధా కపూర్. ఈ సినిమా విడుదలై ఏడాది కావొస్తున్నా.. ఇప్పటికీ ఆమె తన తదుపరి ప్రాజెక్టును ప్రకటించలేదు. మహారాష్ట్ర జానపద ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన విఠాబాయి భావు మంగ్ నారాయణ్ గావ్‌కర్ బయోపిక్‌లో శ్రద్ధ నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్టు గురించి మరో విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఈ దీనికి ‘విట్టా’ అనే పేరును ఖరారు చేసినట్లు సమాచారం. దినేశ్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ‘ఛావా’ ఫేమ్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. పుణెలో ఉన్న విఠాబాయి కుటుంబం నుంచి ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన హక్కులను పొందినట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com